జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం | 28 | జూలై | 2025 | పేజీలు: 12

## ఆరోగ్యమే దేశాభివృద్ధికి బలం : మంత్రి వివేక్

కేర్ హాస్పిటల్స్, ఐఎంహెచ్ ఆధ్వర్యంలో 'ఆక్యుమెడ్' కార్యక్రమం



2





# 11 రూపాయలకే

# ఓపిని అందిస్తున్నాం

**ప్రాణః హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

శంకర్ పల్లి జులై 27( ప్రజా జ్యోతి ) శంకర్ పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రాణః హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మరియు మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నాణ్యతమైన విద్య సేవలందించడంలో పోటీ పడాలని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం శంకర్ పల్లి లోని ప్రాణ హాస్పిటల్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందడం .మిగతా 2లో



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా భారీ చేరికలు**

**ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా**

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**



బషీరాబాద్ జులై 27 ప్రజా జ్యోతి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా భారీ చేరికలు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిఅన్నారు. బషీరాబాద్ మండలంలోని ఎక్మాయిగ్రామనికి చెందిన దాదాపు 100మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అభివృద్ధికి ఆకర్షితులై హైదరాబాద్ క్యాంపు కార్యలయంలో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బుయ్యాన్ని ..మిగతా 2లో

## ఈ నెల 29న దాదాపు 230 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



యాలాల్ జూలై27 ప్రజా జ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో తాండూర్ నియోజకవర్గ పరిధిలో యాలాల్ మండలంలోని దౌలాపూర్ గ్రామ పరిధిలో నియోజకవర్గనికి మంజూరైన ఆరు నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లకు మరియు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ..మిగతా 2లో

## నాసిరకమైన పనులతోనే ఇలాంటి దుస్థితి

**కాగ్నా నది వంతెనపై ఏర్పడిన పగుళ్ల ను పరిశీలించిన ఎమ్మెల్యే**

**గత ప్రభుత్వ తప్పిదాలతో కళ్ళముందే కుంగిపోతున్నాయి**

**ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



తాండూర్ జులై 27 ప్రజా జ్యోతి :- గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి నాసిరకమైన నిర్మాణాలు చేపట్టారని తాండూర్ ఎమ్మెల్యే మనో హర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజు కాగ్నా వంతెనపై ఏర్పడిన డ్యామేజీని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సబ్ కలెక్టర్ ..మిగతా 2లో

## ఆరోగ్యమే దేశాభివృద్ధికి బలం : మంత్రి వివేక్

**మొదటి పేజీ తరువాయి...**

హైదరాబాద్, జూలై 27 (ప్రజా జ్యోతి) : శ్రామికుల ఆరోగ్యం మన దేశ అభివృద్ధికి బలమైన ఆధారం అని కార్మిక మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి అన్నారు. కేర్ హాస్పిటల్స్, ఐఎఓహెచ్ అనుబంధ శాఖ అయిన అసోసియేషన్ ఫర్ ఆక్యుపేషనల్ హెల్త్(ఎఓహెచ్-తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్) కలిసి 'ఆక్యుమెడ్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాయి. జాతీయ వృత్తి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని హోటల్ మేరిగోల్డ్ లో వృత్తి ఆరోగ్యం, కార్పొరేట్ ఉద్యోగుల శ్రేయస్సును మెరుగుపర్చే అంశాలపై చర్చించారు. వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ అఫ్ హెల్త్ సైన్సెస్ ఉప కులపతి డాక్టర్ పి.వి.నంద కుమార్ రెడ్డి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిర్లా ఎన్‌యు వైస్ ప్రెసిడెంట్, ఐఎఓహెచ్ మాజీజాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.పి.వివేక్ చంద్రరావు, హెడ్ మెడికల్ డివిజన్(రిటైర్డ్), ఎన్ఎఫ్‌సి, ఐఎఓహెచ్ మాజీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జె.విజయ్ రావు, కేర్ హాస్పిటల్స్ చీఫ్ సేల్స్, మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్, ఎస్ఎస్ఎంసి సీనియర్ ఆక్యుపేషనల్ హెల్త్ ఫిజిషియన్, హైదరాబాద్‌లోని ఎఓహెచ్-ఎపి బ్రాంచ్ ప్రెసిడెంట్ డా.పి.ఆర్.నంద కిషోర్, ఎఓహెచ్ఎ-పి బ్రాంచ్ కార్యదర్శి పిరమల్ ఫార్మా లిమిటెడ్ ఓహెచ్, ఐహెచ్ హెడ్ డాక్టర్ దీప్తి సరోజిని టి.ఎస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు





**మొదటి పేజీ తరువాయి...**

మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసిస్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మర్కేట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి,సొసైటీ చైర్మన్ వెంకట్రామి రెడ్డి గ్రామస్తులు మాజీ ఎంపిటిసి కాశప్ప, మధుసూదన్,వెంకటప్ప, శ్యామప్ప, పి.రవి, నర్సప్ప, గంగధార్,మధు, వెంకటయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 11 రూపాయలకే ఓపిని అందిస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి...**

చాలా కష్టం, అలాంటిది అన్ని రకాల సేవలు ఒక దగ్గరకి తీసుకువచ్చిన హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు అత్యవసర పరిస్థితిలో నగరానికి వెళ్లకుండా అన్ని రకాల ఎక్విప్మెంట్ హంగులతో హాస్పిటల్ ను ప్రారంభించడం చాలా సంతోషకరం.

కొద్దిగా సమాజసేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు హాస్పిటల్ ఎండి వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల కు సేవ చేయాలనే నేపంతో ఈ హాస్పటల్ ను ప్రారంభించాము.

**ఒక నెలపాటు 11 రూపాయలకే ఓపిని అందిస్తున్నాము.**

ఈ హాస్పిటల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గా రూపొందించాము అందులో గైనకాలజిస్ట్, పీడియాట్రిక్, రాథోపెటిక్, ఈఎన్టి, స్కిన్ స్పెషలిస్ట్ అనేక రకాలైన డిపార్ట్మెంట్లు మా హాస్పిటల్లో ఉన్నాయి.ఇవే కాకుండా రక్త పరీక్షలు మరియు అనేక పరీక్షలకు మా హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయి వాటికి తక్కువ ఫీజు తో అన్ని పరీక్షలు నిర్వహిస్తాం.

**పేద ప్రజలకు పెద్ద ఎత్తున డిస్కౌంట్లు కూడా అందిస్తున్నాము.**



మా హాస్పిటల్ లో ల్యాండ్ ల్యాప్లో అనే ప్రత్యేకమైన ఆపరేషన్ థియేటర్ ఉన్నది ఇందులో సర్జరీ జరిగిన వారికి ఇన్ఫెక్షన్ కాకుండా ఉంటుంది ఇది మన శంకర్పల్లిలో ఎక్కడా లేదు మన దగ్గరే మొదటగా ఏర్పాటు చేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి బిజెపి నాయకులు బిజెపి నాయకులు రాములు గౌడ్ వాసుదేవ్ కన్నా ప్రతాపరెడ్డి ప్రభాకర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి ఉపాధ్యక్షుడు మన్నె లింగం పిఎసిఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశిటి మోహన్ , శంకర్పల్లి మాజీ ఉప సర్పంచ్ సాతా ప్రవీణ్ కుమార్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఉప సర్పంచ్లు ప్రజాప్రతినిధులు, మాజీప్రజా ప్రతినిధులు, హాస్పిటల్ యాజమాన్యం వారి కుటుంబ సభ్యులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# నాసిరకమైన పనులతోనే ఇలాంటి దుస్థితి

**మొదటి పేజీ తరువాయి...**

ఉమా శంకర్ ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రెండేళ్ల క్రితం రూ 16 కోట్ల 80 లక్షలతో కాగ్న నదిపై నిర్మించిన వంతెన కొన్నాళ్ళకే ఇలా కుంగిపోయే పరిస్థితి నెలకొంద న్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కట్టిన ఏ వంతెన కూడ మంచిగా నిర్మించలేదని విమర్శించారు. ఎంతో రద్దీగా ఉండే తాండూర్ నియోజక వర్గలోని కాగ్న నదిపై నిర్మించిన ప్రధాన బ్రిడ్జి కేవలం మూడు సంవత్సరాలోపే కుంగిపోవడం అనేది గత పాలకులకు ప్రజలపై విశ్వాసం



కాకుండా కేవలం కమీషన్లపై ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని చెప్పారు.త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పై పూర్తి విచారణ చేసి ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎమ్మెల్యే తో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ చైర్మన్ కాంగ్రెస్ నాయకుడు వడ్డే శ్రీనివాస్, ,స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఈ నెల 29న దాదాపు 230 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మొదటి పేజీ తరువాయి...**

స్కూల్ తో పాటు వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరవుతున్న సందర్భంగా ఏర్పాట్లు ను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పి ఐ సి ఎస్ సురేందర్ రెడ్డి తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలిరెడ్డి వికారాబాద్ జిల్లామత్స్యకార సంఘం చైర్మన్ శ్రీధర్ డైరెక్టర్లు బిసి సెల్ అధ్యక్షుడు మాజీ మండల అధ్యక్షుడు అయ్యంగారి భీమప్ప అమృతప్ప సంగం హనుమంతు ముదిరాజ్తిమ్మాయపల్లి



అమరనాథ్ రెడ్డి బెన్నూర్ రఘు రెడ్డి జుంటుపల్లి విజయకుమార్ అగ్గనూర్ వెంకటయ్య మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభించిన రెండున్నర ఏళ్లకే
# 100 ఏండ్లు నిండాయి

**తాండూరు కాగ్న నదిపై 16 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వంతెన**

**భారీ రంధ్రంతో ప్రమాదం అంచున రాకపోకలు**

**నాసిరకం పనులకు కారకులెవరు అంటూ విమర్శలు**

**తాండూరు, కోడంగల్ రోడ్డు మార్గంలో ఘటన**

**హెచ్చరిక కటౌట్లు ఏర్పాటుచేసిన పోలీస్ శాఖ**

**ఘటన స్థలాన్ని పరిశీలించిన తాండూరు సబ్ కలెక్టర్, డి.ఎస్.పి**








**తాండూర్ జులై 27 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా తాండూరు,కోడంగల్ రోడ్డు మార్గంలో కాగ్నా నదిపై గత రెండున్నర ఏండ్ల క్రితం నిర్మించిన వంతెనకు అప్పుడే 100 ఏండ్లు నిండాయని పలువురు వాహనదారులు స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. తాండూర్ నుండి కోడంగల్ వెళ్లే రోడ్డు మార్గంలో వంతెనకు ఎడమ భాగమున భారీ రంధ్రం ఏర్పడింది. దీంతో కింద ప్రవహిస్తున్న నీటి జలాలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. ఎవరు కూడా గమనించకపోతే రాత్రి వేళలో భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు స్థానిక నాయకులు వంతెన పై ఏర్పడిన రంధ్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. వాహనదారులను అదుపు చేసేందుకు భార్యకేట్లు ఏర్పాటు చేసి వంతెనకు ఓపక్క మార్గం పైనే వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. గత రెండున్నర సంవత్సరాల క్రితం 16 కోట్ల 80 లక్షల వ్యయంతో వంతెన నిర్మాణం పనులు పూర్తి చేశారు. అప్పట్లో వంతెన నిర్మాణం పనులు ముగిసే సమయం నాటికి పాత వంతెన వరద నీటి ఉధృతిలో కొట్టుకుపోయింది. దీంతో నూతనంగా నిర్మించిన వంతెన ప్రయాణం సాపిగా సాగుతోంది అనుకుంటే ప్రమాదం అంచుకు చేరడంతో ఒక కిలోమీటర్ మేరకు భయం భయంతో ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ ప్రాజెక్టుల నిర్మాణం కోసం టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు మంత్రులు, ఎమ్మెల్యేలు, మా బంధువులే అంటూ కాంట్రాక్టర్ల ఇస్టా రాజ్యంతో ఇలా నాసిరకమైన నిర్మాణం పనులు చేయడంతోనే ఇలా జరిగిందని పలువురు విమర్శిస్తున్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం



**యాలాల్ జూలై 27 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ జిల్లా ఎలక్షన్ కన్వీనర్ బాలేశ్వర గుప్తా అన్నారు. పార్టీ అధిష్టానం టికె ట్టు ఎవ్వరికి ఇచ్చినా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కష్టపడి గెలిపించుకో వాలని ఆయన సూచించా రు. తాండూరు పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తలు, నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన పథకాల ను ప్రజలకు వివరించాలన్నారు. దేశ ప్రజలు నరేంద్రమోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రెసిడెంట్ ఆకుల శివకుమార్ సంగం వెంకటేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేరెల్లిలో శ్రీ సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం





**ధారూర్ జులై 27(ప్రజా జ్యోతి)** శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్య సాయి సేవా సంస్థలు, వికారాబాద్ జిల్లా మరియు సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్ట్, హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సాధురం కంటి వైద్యశాల, హైదరాబాద్ వారిచే ఆదివారం కేరెల్లిలోని శ్రీ సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది మొత్తం 195 మంది పేషెంట్స్ కంటి పరీక్షలు నిర్వహిం చగా వీరిలో 120 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. 40మందికి కాంట్రాక్ట్ ఆపరేషన్ చేయాలని నిర్ణయించగా త్వరలో వీరికి సాధురాం కంటి ఆసుపత్రి, హైదరాబాద్ లో ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. ఈ శిబిరంలో సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ సమన్వయకర్త చిరంజీవి రెడ్డి, మొహమ్మద్ బషీర్,శ్రీ సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం,కేరెల్లి సలహాదారులు అనంత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి యం,ప్రేమ్ కుమార్ ,కోశాధికారి కే,వెంకట్ రాంరెడ్డి,సత్యసాయి సేవా సమితి,కేరెల్లి కన్వీనర్ కే రామకృష్ణారెడ్డి,సాధురం కంటి వైద్యశాల సిబ్బంది డాక్టర్ భగవాన్,డాక్టర్ అజిత్,డాక్టర్ లక్ష్మణ్ సాధురం కంటి వైద్యశాల క్యాంపు సమన్వయకర్త యాదగిరి రామకృష్ణ,సత్య సాయి సేవా సమితి కేరెల్లి, సమన్వయకర్తలు మరియు సేవాదళ్ సభ్యులు ఎం, శివకుమార్ రెడ్డి,సంజీవరెడ్డి, కాంత్ రెడ్డి,బలవంత రెడ్డి, అనంతరెడ్డి,నర్సింలు, అనంతయ్య,రాజేందర్ రెడ్డి, వంశీధర్ రెడ్డి,శశిధర్ రెడ్డి, నవరతన్ రెడ్డి,సాయి, బాలవికాస్ విద్యార్థులు, ఉత్సాహంగా సేవలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తైకాండో చాంపియన్ షిప్ 2025

**రాష్ట్ర స్థాయి పోటీలలో పరిగి ప్రాంత విద్యార్థి కి రెండు వెండి పతకాలు**



**పరిగి, జూలై 27 (ప్రజాజ్యోతి) :**పరిగి పట్టణములో ని శ్రీ చైతన్య స్కూల్ లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి మేదర రచిత్ తైకాండో క్యోరూగి అలాగే పూంసే విభాగాలలో 2 వెండి పతకాలు సాధించాడు. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, హైదరాబాద్ లో తైకాండో అసోసియేషన్ అఫ్ తెలంగాణ వారు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర తైకాండో చాంపియన్ షిప్ 2025 రాష్ట్ర స్థాయి పోటీలలో ఆర్ ఆర్ వరల్డ్ తైకాండో అకాడమీ, పరిగి పట్టణంలో ని శ్రీ చైతన్య స్కూల్ లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి మేదర రచిత్ తైకాండో క్యోరూగి, పూంసే విభాగాలలో 2 వెండి పతకాలు సాధించడం జరిగినది. రాష్ట్ర స్థాయి పోటీలలో పరిగి ప్రాంత విద్యార్థి 2 వెండి పతకాలు సాధించడం గర్వకారణం అని ఆర్ఆర్ వరల్డ్ తైకాండో అకాడమీ డైరెక్టర్ రాజు మరియు శ్రీ చైతన్య స్కూల్, ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి, టీచర్స్ తోపాటు పలువురు అభినందించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కొడంగల్ జులై 25 ప్రజా జ్యోతి న్యూస్** కొడంగల్ పట్టణంలోని శ్రీ బాలాజీ కె జి ఉన్నత పాఠ శాల లో పూర్వ విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. పాఠశాలలో 1997-1998 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థి విద్యార్థినిలు ఆదివారం ఆదే పాఠశా లలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహి ంచారు. 27 ఏండ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలలో మైమరిచి పోయారు. అప్పుడు చదువు చెప్పిన టీచర్ల వెంకటప్ప , రవీందర్ , పద్మ, నిర్మల షహీద నర్సింగనాయక్, ల ను ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యారు ్ధలు క్రాంతి కుమార్, అచ్చుగట్ల శ్రీకాంత్, నాగరాజు , ప్రవీణ్ , చంద్ర మోహన్, దుబ్బాస్ సంజీవ్, హేమలత , జయశ్రీ , తదితరులు ఆట పాటలతో సందడిగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు జీవితంలో స్థిరపడినవిద్యార్థులకు అభినందించి పలు సూచనలు చేశారు . కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## హిందు వాహిని జిల్లా ఉపాధ్యక్షులుగా సాయి గణేష్



పరిగి, జూలై 27 (ప్రజాజ్యోతి) :వికారాబాద్ జిల్లా హిందు వాహిని ఉపాధ్యక్షులుగా పరిగి ప్రాంతానికి చెందిన సాయి గణేష్ నియమితులయ్యారు. శనివారం తాండూర్ పట్టణంలో హిందు వాహిని ప్రాంత ప్రముఖుల సమావేశంలో సాయి గణేష్ ని జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ ఆయన మాట్లాడుతూ ధర్మం కోసం మరింత కృషి ధర్మ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తానని అన్నారు. ప్రతిక్షణం ధర్మసేవలో నిమగ్నమై ఉంటానని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



దోమ జూలై 27 ( ప్రజా జ్యోతి ) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామస్తులైన ఎర్రగడ్డ పల్లి వెంకటయ్య కు 31 వేల రూపాయలు,సవుర్ల బిచ్చన్న కు 18 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారం తో మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,చంద్రకాంత్, రాఘవేం దర్,సర్దార్,జి. మొగులయ్య,సంపల్లి చెన్నయ్య, రాం చెంద్రయ్యకె నర్సింలు,నరేష్, డి. మొగులయ్య,లక్ష్మణ్,ఎర్ర ఇస్వయ్య,బైండ్ల తిరుమలయ్య,చెంద్రయ్య,గట్టు అంజిలయ్య మరియు ఇంద్రసేన్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుని జన్మదిన వేడుకలు.



మోమిన్ పేట్. జులై 27 (ప్రజా జ్యోతి ) మో మిన్ పేట్ మండలం కేసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆలంపల్లి ఆనందం ( నందు ) జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## దున్నపోతు మీద వాన కురిసినట్లు ఉంది

# ఆర్-బి అధికారుల తీరు...?

**ఆర్-బి అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికులకు శాపం.**

**ధారూర్ బస్టాండ్ ఎన్నాళ్ళిలా..?**

**మురికికుంటలా బస్టాండ్ ప్రాంగణం..**

**ప్రయాణికులకు శాపంగా మారిన వైనం,**

**బస్టాండ్ వంక కన్నెత్తి చూడని అధికారులు,పాలకులు.**

ధారూర్ జూలై 27 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో దాదాపు 26 ఏళ్ళ క్రితం 1999 సంవత్సరంలో ప్రయాణికుల సౌకర్యార్థం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని పెద్దలు ప్రజల కోసం ఏర్పాటు చేశారు. ఇక ఆనాటి నుండి ఈనాటి దాకా ఏ ఒక్కరు కూడా కూడా పట్టించుకున్న పాపాన పోలేదుప్రయాణికుల ఇబ్బందులను తెలుసుకునే ప్రయత్నం కూడా చేయకపోవడం అత్యంత దురదృష్టకరం. అద్వాన స్థితిలో ఉన్న బస్టాండ్‌లో కనీసం మౌలిక వసతుల కల్పన కొరకు







ఆర్టీసీ అధికారులు,పాలకులు ప్రత్యేక నిధులను కేటాయించి బస్టాండ్ లో వసతులు ఏర్పాటు చేయాలన్న కనీస ధ్యాస లేకపోవడం సిగ్గుచేటు .మురికి కుంటలా మారి దర్శనమిస్తున్న బస్టాండ్ లోకి వెళ్లి బస్సు ఎక్కడానికి ప్రయాణికులు జంకుతున్న పరిస్థితులు దాపురించాయి. బస్టాండ్ ప్రాంగణాన్ని పూర్తిగా గాలికి వదిలేయడం పట్ల అధికారులు,పాలకులను ప్రయాణికులు చీదరించు కుంటున్నారు. ఒక్కటంటే ఒక్క సదుపాయం కూడా లేకపోగా దారిద్రమైన పరిస్థితుల్లోకి బస్టాండ్ మారింది. ఈ విషయంపై ఎన్నోమార్లు అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్ళినప్పటికి ఎలాంటి చలనం లేకుండా పోయిందని స్థానికులు పేర్కొంటున్నారు .బస్టాండ్ పరిస్థితి ఇలా ఉండటంతో బస్సులు రోడ్డు పైనుండే వెళ్లిపోతుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ప్రయాణికులు వాపోతున్నారు. గతంలో ఎన్నో మార్లు వివిధ పత్రికల్లో కథనాలు వెలువడిన దున్నపోతు మీద వాన కురిసినట్టు అధికారులు పాలకుల్లో ఎలాంటి చలనం లేకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా అధికారులు,నియోజకవర్గ పాలకులు స్పందించి ధారూర్ బస్టాండ్ ను సౌకర్యవంతంగా తీర్చిదిద్ది వాడుకలోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించాలి.

**- బిఆర్ఎస్ యువ నాయకులు రాజు,**

బస్టాండ్ లో కనీసం మూత్రశాలలు కూడా లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు వర్షాకాలం రావడంతో వర్షపు నీరు నుండి దుర్వాసన వెదజల్లుతుంది. ఆర్టీసీ యాజమాన్యం స్పందించి ధారూర్ బస్టాండ్ లో పలు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలి. ధారూర్ బస్టాండ్ ను శుభ్రం చేసి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రాజు కోరారు.

**- అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.**

సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని బస్టాండ్ చుట్టూ సీసీ రోడ్డు వేసి ఉపయోగంలోకి తీసుకురావాలి.

**మాజీ కో ఆప్షన్ మెంబర్ హాఫీజ్**

# స్థానిక ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్**

చేవెళ్ల జులై 27(ప్రజా జ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే కేసు రత్నం పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ ఆధ్వర్యం లో చేవెళ్ల మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సనాహక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మాజీ జిల్లా అధ్యక్షు డు సీనియర్ నాయకులు అంజన్ కుమార్ గౌడ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ రాములు గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, ఎల్.ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో స్థానిక ఎన్నికల్లో అనుసరించవలసిన సూచనలు సలహాలు చేశారు. దేశంలో మోడీ 11 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకుతెలియజేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో సర్పంచులు ఎంపిటిసిలు గెలిపించేందుకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర






నాయకులు ప్రభాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొబ్బిలి కుమార్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ వాసుదేవ్ కన్నా, మండల నాయకులు గౌండ్ల కృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి, జయశంకర్, మాణిక్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఉమా శంకర్ రెడ్డి, బర్ల కృష్ణ అభిలాష్, బాబు, మహేందర్ గౌడ్, తిరుపతిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, ధనుష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అల్లిశ్రీశైలం, వెంకటేష్, సందీప్, కరుణాకర్, మధుకర్ రెడ్డి, ప్రకాష్, హరీష్ కుమార్, మాణిక్ రెడ్డి, బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరోగసి ముసుగులో
# సృష్టి ఫెర్టిలిటీ ధారుణాలు

**అమ్మతనంతో ఆటలాడుకొని లక్షల్లో వసూలు..**

**డాక్టర్ నమ్రత,సిబ్బందిపై కేసులు నమోదు.**

**డిసిపి సాధన రశ్మి పెరుమాల్.**



తిరుమలగిరి జూలై 27 (ప్రజాజ్యోతి) సరోగసి పేరిట చైల్డ్ ట్రాఫికింగ్ కు పాల్పడుతున్న సికింద్రాబాద్ లోని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బాగోతాలు బయటకు వచ్చాయి.ఢిల్లీకి చెందిన ఓ మహిళ బిడ్డను కొనుగోలు చేసి రాజస్థాన్ కు చెందిన దంపతులకు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకులు విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు వివ రాలను నార్త్ జోన్ డిసిపి సాధన రష్మీ పెరుమాల్ ఆదివారం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.రాజస్థాన్ కు చెందిన దంపతులు గోవింద్ సింగ్,సోనియా గత సంవత్సరం సరోగసీకి వెళ్లేందుకు ముందు ఆగస్టులో ఐవిఎఫ్ కోసంసృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్లో డాక్టర్ నమ్రతను కలిసి విషయం తెలిపారు.డాక్టర్ టెస్టుల పేరుతో వారి వద్ద 66వేలు తీసుకున్నారు.ఆ తర్వాత వారి స్పెర్మ్,ఎగ్‌ను తీసుకుని బిడ్డ పుట్టేలా చేస్తామని,మొత్తం 30లక్షలు ఖర్చవుతుందని వారికి తెలిపారు. 15లక్షలు చెక్కు,15లక్షలు క్యాష్ ఇవ్వాలని డీల్ కుదురచు కున్నారు.సరోగసీ కోసం డాక్టర్ నమ్రతకు ఆగస్టులోనే 5లక్షల రూపాయలు వారు బదిలీ చేసారు.తిరిగి సెప్టెంబర్ లో వారి వద్ద డాక్టర్ స్పెర్మ్,ఎగ్ సేకరించారు.ఈ సంవత్సరం మే నెలలో బాదితులు మొత్తం డబ్బు చెల్లించారు. అయితే బిడ్డ పుట్టాక డిఎన్ఎ పరీక్షలు చేయాలని కోరగా డాక్టర్ నమ్రత అందుకు నిరాకరించారు.సరోగసీకి అంగీకరించిన మహిళ భర్త మూడున్నర లక్షలు డిమాండ్ చేస్తున్నాడని చెప్పగా బాధితులు తిరిగి మళ్ళీ 2.50లక్షలు చెల్లించారు.ఆ తర్వాత వైజాగ్ లో డాక్టర్ కల్యాణి అనే ఆవిడ ఈ బిడ్డ మీ బిడ్డే అని ఒక శిశువును చూపించారు. నమ్మిన వారు ఆ బిడ్డను తీసుకొని ఢిల్లీలో ఆ బిడ్డకు డిఎన్ఎ పరీక్షలు నిర్వహించగా ఆ బిడ్డ తమ డిఎన్ఎ తో వారి డిఎన్ఎ సరిపోలలేదు దీంతో తమ బిడ్డ కాదని ఆగ్రహించిన ఆ దంపతులు బిడ్డను అసలైన తల్లి దండ్రులకే అప్పగించాలని డాక్టర్ కల్యాణిని కోరారు. అనంతరం డాక్టర్ నమ్రతను కలిసేందుకు ఆ దంపతులు ప్రయత్నించగా ఆమె వారికి అందుబాటులోకి రాలేదు.దీంతో వారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా విచారణ అనంతరం డాక్టర్ నమ్రత,ఆమె సిబ్బంది పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసినట్లు డిసిపి తెలిపారు.అయితే డాక్టర్ నమ్రతను రిమాండ్ తర్వాత కస్టడీకి తీసుకుని విచారిస్తే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లో జరిగిన ఇలాంటి మరికొన్ని దారుణమైన విషయాలు బయటకు రావొచ్చని పోలీసులు భావిస్తున్నారు.ఈ సమావేశంలో పలువురు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దోమ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వసంత్



దోమ జూలై 27 ( ప్రజా జ్యోతి ) : దోమ నూతన ఎస్సై గా వసంత్ ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఆనంద్ కుమార్ వికారాబాద్ వీఆర్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో వసంత్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ..మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్‌స్టేషన్ కి వచ్చిన పిర్యాదుల సమస్యలు పరిష్కరిస్తూ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానన్నారు.

## ఇన్స్పెక్టర్ గురువయ్యకు సన్మానం



శామీర్ పేట్, జూలై 27,(ప్రజాజ్యోతి) శామీర్ పేట్ మండలం తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన ఇన్స్ పెక్టర్ గురువయ్యను శామీర్పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగరావు ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సామాన్య ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నూతనంగా విచ్చేసిన సిఐ గురువయ్యను నర్సింగరావు కోరారు. శాంతి భద్రతలపై తగు చర్యలు తీసుకుంటామని సిఐ గురువయ్య తెలిపారు.

## విలియా మూన్ స్కూల్ స్థలంలో అడుగుపెడితే అంతు చూస్తాం

**తాండూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి యూత్ లీడర్ జోగుల ఎబినేజర్ హెచ్చరించారు.**



తాండూర్ జూలై 27 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని విలియా మూన్ పాఠశాల స్థలం లోకి అడుగు పెడితే ఊరుకోబోమని తాండూరు మెథడ్ సెంట్రల్ చర్చి యూత్ లీడర్ జోగుల ఎబినేజర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా విలియామూన్ పాఠశాల ట్రస్టు పేరిట ఉన్న భూమిని అక్రమంగా చొరబడెందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా ఊరుకోబోమని హెచ్చరించారు. తాండూర్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎంతో పేరుగాంచిన ముజీబ్ ఖాన్ అనే వ్యక్తి క్రిస్టియన్ భూములపై పని కట్టుకొని ఆక్రమించుకోవడం తగదన్నారు. క్రైస్తవులం ఎంత మంచి వాళ్లంమో అంతే స్థాయిలో ఆగ్రహిస్తే తట్టుకోరని హెచ్చరించారు.

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
## జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం



**తాడి బోయిన రామస్వామి**

శేరిలింగంపల్లి,జూలై 27 (ప్రజాజ్యోతి): జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,మియాపూర్ లో గల గ్రేస్ అనాధా శ్రమంలో,మాత పిత్రు సమానులైన వృద్ధులకు అల్పాహారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ. .. జూలై 4వ ఆదివారాన్ని జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం గా ప్రపంచవ్యాప్తంగా జరుపు కుంటున్నారు. అందులో భాగంగానే నేటి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు.సృష్టిలో తల్లి దండ్రులకి మించిన దైవం లేదు అందుకే అనాదిగా ఈ సృష్టిలో ఈ సమాజంలో తల్లి,దండ్రి, గురువు, దైవం అని అంటారు.ఈ సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని ఈ సృష్టికి ఈ సమాజానికి తెలియజేసేవాడు ప్రమద గణాధిపతి అయిన గణపతి స్వామి.తల్లి తన సంతానాన్ని నవమా సాలు మోసి, కనీ, పెంచి, వారిని ఒక పూట పస్తు ఉండైనా సరే నిస్వార్ధంగా, సపర్యలతో పెద్ద వాళ్ళను చేస్తుంది.తండ్రి తన సంతాన సర్వతో ముఖాభివృద్దికి తన చెమటను రుధిరంగా మార్చి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతాడు. తల్లిదండ్రులు నిస్వార్ధపరులు. నేటి యువత స్వార్ధ చింతనతో జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడాల్సినది పోయి,స్వార్ధ చింతనతో నిర్లక్ష్యానికి గురిచేసి, అనాధాశ్రమాలపాలు చేస్తున్నారు. ఇది సమాజానికి శుభపరిణామం కాదు. కావున స్వార్ధ చింతనను విడనాడి, తల్లిదండ్రులను అక్కున చేర్చుకోవడమే కాదు, కడదాకా వారికి సపర్యలు చేసే బాధ్యత పుత్ర పౌత్రుల మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ, పాలం శ్రీను,మల్లేశ్వర రావు, బాలరాజు, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్

**ఆటో డ్రైవర్‌ను సన్మానించిన సీఐ శ్రీనాథ్**




శామీర్ పేట్,జూలై 27, (ప్రజాజ్యోతి)ఆటోలో మర్చిపోయిన యువతి హ్యాండ్ బ్యాగ్ ను అప్పగించిన ఆటో డ్రైవర్ నందకిషోర్ ఈ సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఆటో డ్రైవర్ నందకిషోర్ తన ఆటో(టీఎస్ 36 టిఎ 3028) లో ప్రయాణించిన ఓ యువతి హ్యాండ్ బ్యాగ్ మర్చిపోయి, దిగిపోయింది. దీని గమనించిన ఆటో డ్రైవర్ నిజాయితీతో వెంటనే శామీర్ పేట పోలీస్ స్టేషన్ లో అప్పగించాడు. వెంటనే విచారణ చేపట్టిన సిఐ శ్రీనాథ్ అల్వాల్ ప్రాంతానికి చెందిన నల్ల గల్ల రాణి కు చెందిన హ్యాండ్ బ్యాగు గా గుర్తించారు. వెంటనే ఆమెను పోలీస్ స్టేషన్ కి పిలిపించి హ్యాండ్ బ్యాగ్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె శామీర్ పేట పోలీసులకు ధన్యవాదాలుతెలియజేశారు.

ఈ సందర్భంగా నిజాయితీతో బ్యాగును అప్పచెప్పిన ఆటో డ్రైవర్ నందకిషోర్ ను సిఐ శ్రీనాథ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దశరథ్, బాధితురాలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన ట్రాఫిక్ పోలీసులకు ఘన సన్మానం.

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జులై 27 (ప్రజాజ్యోతి)



సికింద్రాబాద్ మహంకాళి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కారుకు అకస్మాత్తుగా టైరు పంక్చర్ అయ్యింది.అదే సమయంలో కుండపోత వర్షం పడుతుండగా ఆ కుటుంబం ఏం చేయాలో పాలుపోక ఆందోళనలో పడ్డారు.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మహంకాళి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ లు జాకీరుద్దీన్ నవీన్ లు ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో ఉన్నారు.జోరువానలో ట్రాఫిక్ లో ఇరుక్కుని టైర్ ఫంక్చర్ అయిన ఆ కుటుంబాన్ని వారు చూసి వెంటనే స్పందించి వారికి సహాయం చేశారు.జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వారు స్వయంగా ఆ కారు టైరు మార్చి ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా పరిస్థితిని నియంత్రించారు.వారి నిస్వార్థ సేవను గౌరవిస్తు ట్రాఫిక్- %×% నార్త్ జోన్‌కి చెందిన ఎసిపి జి శంకర్ రాజు,ఆర్ఎస్ఐ మహేశ్,మహంకాళి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సమక్షంలో వారిరువురిని శాలువా పూలమాలలతో ఆదివారం ఘనంగా సత్కరించారు.మామూలు సమయాలలోనే ఎవరికైనా ఏదైనా ఆపద కలిగితే పట్టించుకోకుండా వెళ్ళిపోయే ఈ రోజుల్లో ఓ కారు టైరు పంక్చర్ అయి ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి వారికి సహాయం చేసిన ఆ ఇద్దరు కానిస్టేబుల్ ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని విధులు నిర్వర్తించాలని ఆయన కోరారు.

# తల్లికి నివాళిగా శంషాబాద్‌లో నిరుపేదలకు అన్నదానం

## నీలమ్మ 9వ వర్ధంతి సందర్భంగా 2,000 మందికి భోజనం

## అన్నెపు ప్రభు సేవలను అభినందించిన సీపీఐ నేత పర్వతాలు





రాజేంద్రనగర్, జూలై 26 (ప్రజా జ్యోతి) తల్లి నీలమ్మ 9వ వర్ధంతి సందర్భంగా కుమారుడు అన్నెపు ప్రభు సోమవారం 2,000 మంది పేదలకు అన్నదానాన్ని నిర్వహించి నన్యమైన ఉదాహరణగా నిలిచారు.శంషాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నేత పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా పాల్గొని, అన్నదానానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు నిండిపోతున్న ఈ కాలంలో, తల్లిని జ్ఞాపకం చేసుకుంటూ సేవచేసే కొడుకు అరుదు అన్నారు. అన్యపు ప్రభు ప్రతి సంవత్సరం అన్నదానం చేస్తుండటం ప్రశంసనీయం అని తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న అన్నెపు ప్రభు, కార్మికుల సంక్షేమంతో పాటు సామాజిక సేవలోనూ అంకితభావం కనబరుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, మండల కార్యదర్శులు నర్రగిరి, నందిగామ గడ్డం జంగయ్య, మల్లేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి,నాయకులు అరుణ్, శ్రీనివాస్ చారి, నీరటి శ్రీనివాస్ ముదిరాజ్, దేవులపల్లి ఉదయ్ రాజ్, కావాలి మల్లేష్, శ్రీను నాయక్, పతేంగే ప్రశాంత్, సతీష్. శైలేందర్. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పకపోతే రోడ్లపై తిరగనివ్వం

## యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శంషాబాద్ లో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర

## దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ దిష్టిబొమ్మ దగ్ధం



రాజేంద్రనగర్, జూలై 27 (ప్రజా జ్యోతి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మతో ర్యాలీగా శవయాత్ర నిర్వహించి అనంతరం హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు నెంబర్ కూడా గెలిచే స్థాయి నీకు లేదన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వేయకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానంటూ బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసి ఎమ్మెల్యేగా గెలిచిన నీవు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీకు ఎక్కడిది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయ్యాక తెలంగాణ రాష్ట్రంలో అనేక స్కీములు తీసుకోవచ్చు పేద ప్రజలకు అందిస్తున్నారు. లోటు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి 24 గంటల పాటు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చెందాలని లక్ష్యంతో విదేశాల నుంచి సైతం పెట్టుబడిదారులను తీసుకువచ్చి కంపెనీల నెలకొల్పడం జరుగుతుందన్నారు. ఇదంతా చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు



చేస్తున్నారన్నారు. ఇష్టం వచ్చినట్లు ముఖ్యమంత్రి పై మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. గతంలో మీ మాజీ మంత్రి కేటీఆర్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ కాలం గడిపారు అన్నారు. ఎంతో మంది సెలబ్రిటీల జీవితాలతో కూడా కేటీఆర్ చలగాట మాడారన్నారు. అదంతా ఇప్పుడు ఆధారాలతో సహా బయట పడేసరికి ఏం చేయాలో తోచక ప్రభుత్వాన్ని బదులం చేయడానికి విమర్శలు చేస్తున్నారన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని మరిచిపోవద్దు అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులు ఇతరులను విమర్శించేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. ఇలాగే విమర్శలు చేస్తే ఈరోజు దిష్టిబొమ్మతో శవయాత్ర చేశాం కానీ, నిజంగానే శవయాత్ర చేయాల్సి వస్తుందని ఘాటుగా విమర్శించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబుల్ రెడ్డి నగర్ వద్ద కొత్త యూటర్న్ ఏర్పాటు చేయాలి

## బాబుల్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతిపత్రం అందజేసిన అసోసియేషన్ నాయకులు



రాజేంద్రనగర్, జూలై 27 (ప్రజా జ్యోతి)బాబుల్ రెడ్డి నగర్ వద్ద కొత్త యూటర్న్ ఏర్పాటు చేయాలని బాబుల్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని ఆరాంఘర్ నుండి దుర్గా నగర్ మధ్య బాబుల్ రెడ్డి నగర్ వద్ద ఇన్నర్ రింగ్ రోడ్డు కు యూటర్న్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం రాజేంద్రనగర్ మెల్ల ప్రకాష్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందజేసిన బాబుల్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఇన్నర్ రింగ్ రోడ్డుకు బాబుల్ రెడ్డి నగర్ పక్కన సోలిటర్ స్కూల్ దగ్గర యూటర్న్ ఉండేదని ఇప్పుడు రోడ్డు డివైడర్ పనులునడుస్తున్నందున ఆ యూటర్న్ మూసివేశారని దీనితో బాబుల్ రెడ్డి నగర్ ఆదర్శనగర్ టాటానగర్ బృందావన్ కాలనీ మార్కండేయ నగర్ కాలనీ ప్రగతి కాలనీ రామకృష్ణ హిల్స్ కాలనీవాసులు సుమారు 20వేల జనాభా కలిగిన కాలనీలో ఉన్నాయన్నారు ఈ కాలనీ నుండి ఆరాంఘర్ వైపు వెళ్లాలంటే దుర్గా నగర్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకుని రావాల్సి వస్తుందన్నారు. దీనితో శివరాంపల్లి పాఠశాలకు 600 మంది విద్యార్థులు నిత్యం వెళుతూ ఉంటారని, యూటర్న్ లేకపోవడం వల్ల ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గతంలో కాలనీవాసుల మందిరము అధికారులను తెలియజేయగా వారు యూటర్న్ కోసం కొంత ప్రాంతాన్ని వదిలేశారని, ఇప్పుడు మళ్లీ యూ టర్న్ మూసి వేస్తున్నారు. కావున తమరు చొరవ తీసుకొని కాలనీవాసులకు ఇబ్బంది కాకుండా బాబుల్ రెడ్డి నగర్ కాలనీ వద్ద యూటర్న్ ఏర్పాటు చేసేలా కృషి చేయాలని అన్నారు.దీనికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించారని, అధికారులతో మాట్లాడి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో సోమ శ్రీనివాస్, అక్యం రఘు యాదవ్, కాళిదాస్, జగన్, హనుమంతు, సాగర్, మల్లేష్, లక్ష్మణ్, కేఎస్ రెడ్డి, సోమ సందీప్, సురేష్, శంకర్, నవీన్ గుప్తా, రవి, మల్లు, శేఖర్, రఘువీర్, రాజ్ కుమార్, ఆకుల శ్రీనివాస్, సింహాద్రి, ఆనంద్, సాగర్, సునీల్, సన్నీ, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీ

# సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, జులై 27 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ లోని హేమ దుర్గా పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కంఠంలో భాగమైన సేవాదళ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఇది ఆనాదిగా కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆదివారం ఈ కార్యక్రమం చేసుకోవడం ఆనవాయితీ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీ ఏకంగా ఉండి చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి అన్ని విషయాలను ప్రజలకు చేరవేయాలని, ప్రజలను సంఘటితం చేయాలని ప్రజలు అంతా ఏకవంతంగా ముందుకు సాగాలని అన్నారు. భారతదేశం అంతా కూడా ఏకధాటిగా కలిసిమెలిసి ఉండాలి. కులమత వర్గాలకు అతీతంగా అన్ని వర్గాలు అన్ని మాతాలు అన్ని ప్రాంతాలు మమేకమై దేశమంతా ఏకమై ముందుకు సాగాలని నాటి కాంగ్రెస్ ప్రజలు ఇచ్చిన దాన్ని దృష్టి పెట్టుకొని ఈనాటి వరకు సేవాదళ్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా పేద ప్రజలకు అజెండా పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని

ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ప్రతి అభిమాని ప్రతి నాయకుడు పేద ప్రజలకు అండగా ఉండాలని మన దేశంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ దళ్ టిపిసి జనరల్ సెక్రెటరీ డిస్టిక్ ఇంచార్జ్ ఎండి వాజిద్ పాషా, సేవాలాల్ స్టేట్ సెక్రెటరీ జే.మధు, సేవాదళ్ స్టేట్ సెక్రటరీ బొట్టు .శ్రీను, సేవాదళ్ నాయకులు అంజిద్ అలీ, ఎండి యూసఫ్ పాషా, గౌస్ భాయ్, సదత్ అక్రమ్ భాయ్, మరియు జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, ఏ ఏం సి వైస్ చైర్మన్ ప్రకాష్, బీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్, ఏఎంసి కూకట్పల్లి మార్కెట్ డైరెక్టర్ అయాజ్, ఏఎంసీ బోయిన్పల్లి మార్కెట్ డైరెక్టర్ అస్లాం, కూకట్ పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి సలీం, శివ చౌదరి, నయీం, సాయిరాం, రమణ, శ్రావణ్, వాసు, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఏం సంధ్య , సాయి తులసి తదితరులు పాల్గొన్నారు

## ఆర్ ఆర్ జువెలరీ షాపును ప్రారంభించిన పి.ఎస్.సి చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి, జూలై (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాకు కాలనీలో ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ జ్యువలరీ షావును ముఖ్య అతిధులు గా పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,స్థానిక నాయకులతో కలసి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆర్ ఆర్ జ్యువలరీ షాపు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా, జే. బలరాం యాదవ్, తిరుపతి యాదవ్, సుద్దపల్లి విజయ్ కృష్ణ, రాజమోహన్ రావు, విజయ్ కుమార్ రెడ్డి, తోట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కాలనీలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నటిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి





**మహేశ్వరం, జులై 27,(ప్రజా జ్యోతి).** మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలో బోనాల మహొూత్సవం సందర్భంగా యువజన నాయకులు ధనరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డి జనరల్ సెక్రటరీ,ఇమ్రాన్ అలీ, కాలముల సంతోష్, కల్యాణ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యూనుస్,భార్గవ్ గౌడ్,రవలి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ బోనాలు

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 27 (ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం ఇంజాపూర్ గ్రామం పరిధిలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం దిలావర్ ఖాన్ చెరువు ప్రక్కన కొలువై ఉన్న ముత్యాలమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ బద్దంగా బోనాలను తలపై ధరించి ముత్యాలమ్మ దేవాలయం వద్దకు చేరుకొని మొక్కును చెల్లించుకున్నారు .ఇంజాపూర్ మత్స్యకార సంఘం అధ్యక్షుడు మోతాలా చంద్రశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ దిలావర్ ఖాన్ చెరువు తమ మత్స్యకార సంఘం పరిధిలో ఉన్నదని, 2020 సంవత్సరంలో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని ఇక్కడ ప్రతిష్ట జరిగిందని, మూడు వసంతాలు పూర్తిచేసుకుని నాలుగవ వసంతంలోకి అడుగుపెట్టడం జరిగిందన్నారు. మా చెరువు పరిధిలో నిర్మించుకున్న



దేవాలయం అని తాము ఎక్కడ కబ్జాల కుపాల్పడ లేదని అన్నారు. చెరువు ప్రక్కన అమ్మవారి ఆలయం ఉండాలని నమ్మకంతో ఇక్కడ నిర్మించుకోవడం జరిగిందన్నారు.అందుకు ప్రభుత్వం కూడా తమకు సహకరించాలన్నారు. మత్స్యకార సంఘం నుండి తమకు కొన్ని నిధులు మంజూరు అవుతాయని దీంతో పాటుగా ప్రభుత్వం నుండి కూడా మరికొన్ని నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తెరటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ చెరువు పక్కన తాము అమ్మవారి ఆలయాన్ని నిర్మించడం కొందరికి నచ్చడం లేదని, ఆలయ నిర్మాణంలో ఎవరు కూడా ఎలాంటి అడ్డంకులు సృష్టించే వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ భక్తులం దరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం గౌరవ అధ్యక్షులు యారా. రామ్ దాస్, జనరల్ సెక్రటరీ నీలం రాజ్ కుమార్, మాజీ అధ్యక్షులు మోతాళ రాజశేఖర్ ముదిరాజ్, మత్స్యకార సంఘం డైరెక్టర్ రమేష్, సభ్యులు నరసింహా, శంకరయ్య, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మలక్ పేట్‌లో నల్ల పోచమ్మకు ఘనంగా బోనాలు




**శామీర్ పేట్, జూలై 27,(ప్రజాజ్యోతి)** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు, ప్రతీక అయిన బోనాల పండుగ ఉత్సవాలను మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మాలవాడ లో ఉన్న నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహిళలు అందంగా అలకరించిన బోనాలతో డప్పు చప్పుళ్ళ మధ్య తరలివచ్చి అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోతరాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలతో గ్రామమంతా పండగ వాతావరణం నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లు చేశారు.

# వివో ఎక్స్ ఫోల్డ్5 మరియు వివో ఎక్స్200 ఎఫ్ఇ ఆవిష్కరణ



**సోమాజిగూడ,జులై27(ప్రజాజ్యోతి) :** ప్రముఖ మైబైల్ బ్రాండ లలో ఒకటైన వివో తమ నూతన బ్రాండ్ లు అయినటువంటి వివో ఎక్స్ ఫోల్డ్ 5 మరియు వివో ఎక్స్ 200 ఎఫ్ఇ బజాజ్ ఎలక్ట్రానిక్స్ లో అట్టహాసంగా ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పరిశ్రమలో తొలిసారిగా ఆవిష్కరణలను కలిగి ఉన్న వివో ఎక్స్ ఫోల్డ్5 భారతదేశంలోనే అత్యంత వేగవంతమైన ఛార్జింగ్ ఫోల్డ్, ఇది 80 వాట్స్ అతిపెద్ద బ్యాటరీ మరియు ఫోల్డ్‌లో ప్రకాశవంతమైన డిస్ప్లేతో వస్తుందన్నారు. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ విభాగంలో సాటిలేని శక్తి, విజువల్స్ మరియు ఓర్పును అందిస్తుందన్నారు. వివో ఎక్స్ 200 ఎఫ్ఇ స్క్రీన్ సైజు కేటగిరీలో 5000 నిట్స్ తో అత్యంత ప్రకాశవంతమైన డిస్‌ప్లేను, 90 వాట్స్ అత్యంత వేగవంతమైన ఛార్జింగ్‌ను మరియు దాని స్క్రీన్ సైజు కేటగిరీలో అతిపెద్ద బ్యాటరీని అందిస్తుందన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో

# బోనాల వేడుకలు

**పెద్దమ్మ తల్లి దీవెనలతో చెరువులు కుంటలు నిండాలి**

**హయత్ నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకిటి బాలరాజ్ ముదిరాజ్**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 27 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ ఇంజాపూర్ రోడ్డులో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ముదిరాజ్ సహకార సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ యువజన సంఘం సహకారంతో పెద్దమ్మ గుడి కట్ట మైసమ్మ గుడి పోచమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యుల సహకారంతో బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు బోనాలను తలపై ధరించి భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని బోనాల మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసే భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా హయత్ నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకిటి బాలరాజు ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దీవెనలతో ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు కుంటలు నిండాలని, పంటలు పుష్కలంగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలి అన్నారు. గత 15 సంవత్సరాలుగా ఆలయంలో బోనాల పండుగను నిర్వహిస్తున్నామని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగిందని, సుమారు 15 వేల మంది భక్తులు ఆలయానికి చేరుకొని అమ్మవారి దర్శనం చేసుకుంటారన్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సహకార సంఘం హయత్ నగర్ జనరల్ సెక్రెటరీ నిరుడు రఘునాథ్, ఉపాధ్యక్షులు పిడుగు సురేష్, దాసర మోని శ్రీధర్, కోశాధికారి నిరుడు దన్ పాల్, సాంస్కృతిక కార్యదర్శి గొడుగు రమేష్, ఉప కార్యదర్శులు చెన్న మౌని రమేష్, గువ్వల శ్రీకాంత్, సమాచార కార్యదర్శి దేశముని రవీందర్, సలహాదారులు లింగం దశరథ, గుడాల ఎల్లయ్య, గుడాల రాములు, లింగం శ్రీనివాస్, గొడుగు శ్రీరాములు, నిరుడు రాజు, గుడాల మల్లేష్, హనుమాన్ యువజన సంఘం అధ్యక్షుడు లింగం సందీప్ కుమార్, గొడుగు చైతన్య కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్

# హెల్త్ క్యాంపును ప్రారంభం



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ జులై 27( ప్రజాజ్యోతి)** పేద ప్రజలకు ఉచితంగా వైద్య సహాయం అందజేయడం అభినందనీయమని కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ అన్నారు.వారసిగూడలోని రెడ్ రోస్ ఫంక్షన్ హాల్ లో షెనాయ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపును కార్పొరేటర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు పేదల కోసం మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.వైద్యో నారాయణ హరి అని పెద్దలు అన్నారని,ఈ క్యాంపు ద్వారా పేద ప్రజలకు వైద్యం చెరువ అవుతుండడం హర్షనీయమని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.అదేవిదంగా మేడిబావిలోని శ్రీ ముత్యాలమ్మ నల్ల పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కార్పొరేటర్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ,ఆలయ చైర్మన్ కళా ప్రకాశ్,క్యాంపు ఇంచార్జి మహేంద్ర,నాయకులు అజీజ్,కరీం లాలా,కరాటే రాజు,సంగీత్,తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మధు యాష్కి గౌడ్

**ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఘనంగా బోనాల ఉత్సవాలు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బినగర్ నియోజకవర్గంలో పలు కాలనీలలో జరిగిన బోనాల ఉత్సవాలకు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఆయా దేవాలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్మన్ఘాట్, లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించినారు చింతలకుంట, హస్తినాపురం, సాహెబ్ నగర్, హయత్ నగర్ తదితర ప్రాంతాలలో నిర్వహించిన బోనాల వేడుకలలో పాల్గొన్నారు. ఆయా దేవాలయ వద్ద డప్పు చప్పుల్లతో ఆలయ, కాలనీ కమిటీల ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని ఈ సందర్భంగా మధుయాష్కి పేర్కొన్నారు. కార్యక్రమాలలో కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ డిసిసి ప్రధాన కార్యదర్శి తిరుమల శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి బద్రీనాథ్ , డివిజన్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, చెన్నగోని రవీందర్, నాయకులు పార్వతి గణేష్ రెడ్డి రామకృష్ణారెడ్డి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు వినయ్ పటేల్ డాక్టర్ సెల్ ఎరాష్ట్ర వైస్ చైర్మన్ కొండోజు శ్రీనివాస్ గారు, గోపి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మహేందర్ యాదవ్, విద్యా రెడ్డి, ఆల వెంకటరెడ్డి, కోయిలకొండ సునీల్ కుమార్, గారాల శ్రీకాంత్ గౌడ్,ఎరుకల విశ్వనాథ్ గౌడ్, నరేష్ గుప్తా, దిండు ప్రవీణ్ గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, రేణు గౌడ్, జంగయ్య యాదవ్, సతీష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ బిజెపి మండల సెక్రెటరీగా సురేష్ గౌడ్

**మండల కమిటీ, ఆధ్వర్యంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు మానయ్య సలహా మేరకు సెక్రటరీ పోస్ట్ నియామకం**

**పార్టీకి కష్టపడ్డ వారికే పదవులు**

**దానికి నిదర్శనమే మన్మరి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు సురేష్ గౌడ్ కు దక్కిన గౌరవం**

**షాబాద్ మండల కమిటీలో సెక్రటరీగా నూతన బాధ్యతలు తీసుకున్న సురేష్ గౌడ్ భార్య మమత**



**షాబాద్ జులై 28(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల్ బిజెపి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు శ్రీవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మండల కమిటీలో మండల అధ్యక్షుడు మాన్యయ్య, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి సలహా మేరకు బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు, కరుడుగట్టిన కార్యకర్త సురేష్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది. సెక్రటరీగా సురేష్ గౌడ్ భార్య మమత నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో నమ్మకమైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసినందుకు నన్ను నమ్మి నాకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు బిజెపి పార్టీకి బిజెపి నాయకులకు రుణపడి ఉంటానని అన్నారు. భవిష్యత్తులో కూడా బిజెపి పార్టీ బలోపేతానికి అనుక్షణం కష్టపడతానని రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలో రావడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

కార్యకర్త స్థానం నుంచి ఉన్నత పదవులు పొందే అవకాశం బిజెపి పార్టీలోనే ఉందని అన్నారు. గతంలో ఎంతోమంది సామాన్య కార్యకర్తలు ఇప్పుడు ఉన్నత పదవుల్లో పనిచేస్తున్నారని అన్నారు.

# మాజీ సైనికోద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి.



**తిరుమలగిరి జూలై 27 (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలువురు మాజీ సైనికో ద్యోగులు బ్యాంకులలో,ఎటిఎం లలో గన్ లైసెన్స్ లు పొంది ఉద్యోగాలు చేసుకుంటు జీవిస్తున్నారు. అదేవిధంగా వారి గన్ లైసెన్స్ లను రెన్యూవల్ చేసుకుంటు జీవనోపాధి పొందుతారు.అయితే ఇటీవల వారి లైసెన్స్ లు రెన్యూవల్ కోసం పోలీస్ శాఖకు అనుమతుల కోసం దరఖాస్తు చేయడంతో వారు రెన్యువల్ చేయడం లేదని,దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సైనికోద్యోగులు జీవనోపాధి కోల్పోతున్నారని,తమకు న్యాయం చేయాలని సికింద్రాబాద్ పరిధిలోని సైనికోద్యోగులు కంటో న్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను ఆదివారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజే శారు.వారి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వారికి తెలిపారు.అనంతరం శ్రావణ మాస బోనాల సందర్భంగా ఆదివారం మోండా150వడివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్,జయప్రకాష్ నగర్,లోయా నగర్ నల్ల పోచమ్మ,,3వ వార్డులోని దండు మారెమ్మ తల్లి,సీతల పోచమ్మ తల్లి,ముత్తు మరియమ్మ తల్లి,రేణుకా ఎల్లమ్మ తల్లి అమ్మవార్ల దేవాలయాలు,5వ వార్డు మహేంద్ర హిల్స్ లోని వనదుర్గా మాత,నల్ల పోచమ్మ తల్లి అమ్మవార్ల దేవాలయాలలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ప్రజలంతా ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# బతుకమ్మ కుంటలో ఘనంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 27 (ప్రజా జ్యోతి)** సాహెబ్ నగర్ పరిధిలోని బతుకమ్మ కుంటలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ విచ్చేసి శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ ముద్దగౌని భాస్కర్ గౌడ్ సర్వే సత్యనారాయణకు శాలువా కప్పి ఘనంగా సత్కరి ంచారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడం పట్ల వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్ద గౌని భాస్కర్ గౌడ్ ను ఆయన అభినందించారు. అనంతరం ముద్దగౌని భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కొత్తగా రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల మూడు కిలోమీటర్ల దూరం తగ్గుతుందని, గతంలో రోడ్డు ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేయడం కూడా జరిగిందని కావాలని కొందరు రోడ్డు పనులను నిలిపివేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే దేవ రెడ్డి సుధీర్ రెడ్డి ప్రజల కష్టాలను గుర్తించి నిలిచిపోయిన సిసి రోడ్డు పనులను తిరిగి ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బోనాల పండుగకు తాము ఎవరి వద్ద నుండి డబ్బులు వసూలు చేయడం లేదని,తాను సొంతంగా డబ్బులు వెచ్చించి బోనాల పండుగను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలతో వచ్చి మొక్కును చెల్లించుకున్నారు. మహిళలు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయి.

# ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి






**మహేశ్వరం, జులై 27,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని అల్మాస్ గూడ, గుర్రంగూడ, కుర్మల్ గూడా కాలనిలో బోనాల పండుగ సందర్భంగా ఆలయాలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, గడ్డం లింగారెడ్డి, వెంకటేష్ గౌడ్, ఐలమని, జెల్ల రమేశ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భద్రమోని మధు, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు తన నివాసంలో అభిమానుల మధ్యలో ఘనంగా జరుపుకున్నారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యానికి తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, అభిమా నులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు నిర్వహించినారు అనంతరం కేక్ కట్ చేసి గజమానులతో ఘనంగా సత్కరించారు

# ఘనంగా బోనాల పండుగ

**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే బోనాల పండుగ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆలయ కమిటీ సభ్యులతో, స్థానిక సంక్షేమ నాయకులతో కలిసి వివిధ ఆలయాల్లో అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పలు అమ్మవారి ఆలయాలను సందర్శించినారుఈ కార్యక్రమంలో ఆయా స్థానిక సంక్షేమ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బోనం ఎత్తిన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బంది



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే అన్ని పండుగల్లో బోనాల పండుగ ప్రత్యేకత వేరు.హయత్ నగర్ లో బోనాల పండుగను పురస్కరించుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బంది సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాన్ని తలపై ధరించి సమీపంలోని అమ్మవారి ఆలయానికి వెళ్లి ఆలయం చుట్టూ భక్తుశ్రద్ధలతో ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశిస్సులు అందజేశారు. విధుల్లో ఉన్నప్పుడు నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అది తమ కర్తవ్యమనీ,సాధారణ సమయాల్లో గృహిణిగా ఇంటి బాధ్యతలతో పాటు సంస్కృతి సాంప్రదాయాలకు సమయం కేటాయిస్తామని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బంది నిరూపిస్తున్నారు

## ఈటెల రాజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కోలన్ శంకర్ రెడ్డి



**మహేశ్వరం, జులై 27,(ప్రజా జ్యోతి)** మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శామీర్ పేట లోని ఆయన నివాసం లో మర్యాద పూర్వకం గా కలిసి ఈ సందర్భంగా ఎల్బి నగర్,మహేశ్వరం నియోజకవర్గాలలో నెలకొన్న ప్రజల సమస్యల పై వివరించారు. బాలాపూర్ ఆర్సీఐ రహదారిలో వరద ముంపు తో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యని వివరించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాసోజు జనార్ధన్, బీజేవై ఎం అధికార ప్రతినిధి పటాలె నవీన్ కుమార్, జిల్లా నాయకులు రామిడి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం కమిటీల

# ఏకగ్రీవ ఎన్నిక



### కందుకూరు మండల ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు పిట్టల పాండు

**మహేశ్వరం, జులై 27,(ప్రజా జ్యోతి)** కందుకూరు మండల ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆకుల మైలారం,బేగంపేట్, తిమ్మాపూర్, మిర్కాన్ పేట్, బ్యాగరి కంచ గ్రామల లో ముదిరాజ్ సంఘము కమిటీ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఆకుల మైలారం గ్రామ అధ్యక్షులు గా భాషమోని మల్లేష్ ముదిరాజ్, అనేమోని నరహరి ముదిరాజ్ యూత్ అధ్యక్షులు గా కోర్మీ శ్రీకాంత్ ముదిరాజ్ జనరల్ సెక్రటరీ లు గా అనేమోని. శ్రీనివాస్ ముదిరాజ్ ను ఎన్నుకోవడం జరిగింది. బేగంపేట్ గ్రామ అధ్యక్షులు గా పల్లె శ్రీనివాస్ ముదిరాజ్ యూత్ అధ్యక్షులు గా ఆకుల రమేష్ ముదిరాజ్ జనరల్ సెక్రటరీ లు గా పూలగాజుల నర్సింహా ముదిరాజ్ వైస్ ప్రెసిడెంట్గా పూల గాజుల సుధాకర్ ముదిరాజ్ ఎన్నుకోవడం జరిగింది.తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గా సన్నీళ్ల వెంకటేష్ ముదిరాజ్ జనరల్ సెక్రటరీ గా అరిగే వీరాస్వామి ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ గా అంబటి వెంకటేష్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు గా జక్కుల సాయి ముదిరాజ్, తిమ్మాచెరువు సంఘం అధ్యక్షులు గా అరిగే రాఘవేందర్ ముదిరాజ్ లను ఎన్నుకోవడం జరిగింది

**మిర్కాన్ పేట్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కాకి రవీందర్ ముదిరాజ్**

బ్యాగరి కంచ గ్రామ శాఖ అధ్యక్షులు గా డీల్లి సురేందర్ ముదిరాజ్ యూత్ అధ్యక్షులు గా డీల్లి మహేందర్ ముదిరాజ్ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగ సాయన్న జై జ్యోతిరావు పూలే మహనీయుల ఆదర్శంగా తీసుకొని మన హక్కులను మనం సాధించుకుందాం. సాధించుకుందాం బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూపు వల్ల విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు ఆన్యాయం జరుగుతుంది కాబట్టి అందరం ఐక్యమత్యంగా పోరాడుదాం మన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల్ జనరల్ సెక్రటరీ లు కొర్వి సురేందర్ ముదిరాజ్, డీల్లి శ్రీధర్ ముదిరాజ్,యూత్ అధ్యక్షులు కాకి మధుసూదన్ ముదిరాజ్, మండల్ మత్స్య కార సంఘము అధ్యక్షులు పూలగాజుల లింగం ముదిరాజ్, మండల్ ఉపాధ్యక్షులు నల్లి సుదర్శన్ ముదిరాజ్, అనేమోని హరి కృష్ణ ముదిరాజ్ మండల్ కోశాధికారి సన్నీళ్ల వెంకటేష్ ముదిరాజ్, సోషల్ మీడియా అధ్యక్షులు సన్నీళ్ల సత్యనారాయణ ముదిరాజ్, ముదిరాజ్ సంఘము సీనియర్ నాయకులు పల్లె కేశవులు ముదిరాజ్, అనేమోని రాణా ప్రతాప్ ముదిరాజ్ పల్లె గోపాల్ ముదిరాజు కోర్మీ శంకరు ముదిరాజ్, డీల్లి సురేష్ ముదిరాజ్ అనేమోనిపవన్ ముదిరాజ్, సన్నీళ్ల శ్రీరాములు ముదిరాజ్, అంబటి అంజయ్య ముదిరాజ్,అరిగే శివ ముదిరాజ్, జక్కుల శ్రీనివాస్, రుక్కయ్య ముదిరాజ్,పూలగాజుల పాండు ముదిరాజ్,బుగ్గయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉచిత వైద్య శిబిరంతో నిరుపేదలకు ఎంతో మేలు

### జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



**శామీర్ పేట్, జూలై 27,(ప్రజాజ్యోతి)** ఉచిత వైద్య శిబిరాలు నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందనీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం తూముకుంట మున్సిపాలిటీ దేవర యంజాల్ లో న్యూ కాలనీ యూత్ ఆధ్వర్యంలో జీవీకే గ్రీన్ హెల్త్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 72 మందికి షుగర్,రక్త, థైరాయిడ్ పలు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జీవీకే గ్రీన్ హెల్త్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి వైద్య శిబిరాలు నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింగరావు గౌడ్, బీటెక్ సాయి, యూత్ సభ్యులు, జీవీకే గ్రీన్ హెల్త్ హాస్పిటల్ యజమాన్యం, డాక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు

# ఆలేఖ్య ముందుకు రావడం అభినందనీయం

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**కూకట్ పల్లి, జులై 27 (ప్రజా జ్యోతి)** :శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో హోప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హోఫ్ ఆఫ్ హాంగర్ ఉచిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పేద ,మధ్య తరగతి ప్రజల పిల్లలకు ఉచితంగా మంచి నాణ్యమైన ఇంగ్లీష్ విద్య ను అందించడానికి హోఫ్ ఆఫ్ హాంగర్ ఉచిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు కు కృషి చేసిన హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంత విద్యార్థులు ఈ చక్కటి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని, పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మాద్యంలో బోధన కలదని, హోప్ హాంగర్ సంస్థ వారు గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నానని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడానికి నా వంతు సహాయ సహకారాలను ఎల్లవేళలో ఉంటాయని చైర్మన్ గాంధీ తెలిపారు. పైచదువలకు ఆటంకం కల్గకుండా , మంచి గా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతులు సంపాందించుకోవాలని, ఉన్నత శిఖరాలు అందుకోవాలని, మంచి భవిష్యత్తు ను ఏర్పరచుకొని ఉన్నత లో స్థిరపడలని, ఎప్పుడు ఏ సహాయం కావల్సిన తన వంతు కృషి చేస్తానని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో హోప్ ఆఫ్ హాంగర్ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య , హోప్ ఆఫ్ హాంగర్ సభ్యులు వెంకటేశ్వరావు మరియు శ్రీనివాసరావు, మిరయ్య, నాయకులు ప్రసాద్, మారేళ్ల శ్రీనివాస్, శివరాజు గౌడ్, పోతుల రాజేందర్, అనిల్, చంద్రమోహన్ సాగర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## అపే ఇ-సిటీ ఎఫ్ఎక్స్ మాక్స్ ఆవిష్కరణ




**హైదరాబాద్, జూలై 27 (ప్రజా జ్యోతి) :** ఇటాలియన్ ఆటో దిగ్గజం పియాజియో గ్రూప్ 100 శాతం అనుబంధ సంస్థ భార తదేశంలో చిన్న ప్యాసింజర్, వాణిజ్య వాహనాల అగ్రగామి తయారీదారు అయిన పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్(పీవీపీఎల్) కొత్త 2025 అపే ఎలక్ట్రిక్ ఈవీ శ్రేణిని ఆవిష్కరించినట్లు పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, ఎండీ డియెగో గ్రాఫీ ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సివి డొమెస్టిక్ బిజినెస్ అండ్ రిటైల్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ సాగర్ తో కలసి ఆయన మాట్లాడుతూ అపే ఇ-సిటీ అల్ట్రా, కొత్త అపే ఇ-సిటీ ఎఫ్ఎక్స్ మాక్స్ ఉన్నాయన్నారు. ఈ రెండు ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు బ్రాండ్ యొక్క ప్యాసింజర్ వాహన పోర్ట్‌ఫోలియోను మరింత మెరుగు పరుస్తాయన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వధించిన పామెన భీమ్ భరత్





**షాబాద్ జులై 28(ప్రజా జ్యోతి)** షాబాద్ మండలం మల్లా రెడ్డి గూడ గ్రామానికి చెందిన సత్య నారాయణ గారి కూతురు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరూలను ఆశీర్వదించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గమరియు వీరితో పాటుగా పాల్గొన్న షాబాద్ మండల సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలివెటెడ్ కారిడర్ నిర్మాణ బాధితులకు అండగా ఉంటాం



**తిరుమలగిరి జూలై 27 (ప్రజా జ్యోతి)** ఎలివెటెడ్ కారిడర్ నిర్మాణంలో ఇండ్లు,స్థలాలు కోల్పోయే ప్రజల సమస్యలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హామీ ఇచ్చారు. చిన్నతోకట్ట,సంజీవయ్య నగర్,వీకర్ సెక్షన్ కాలనీల ప్రజలు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనా ఆయనకు స్థానికులు తమ సమస్యలు తెలిపారు. 2013 చట్టం ప్రకారం ఇల్లుకు ఇల్లు,భూమి విలువ ప్రకారం ఆర్థిక సహాయం అందజేసెందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్థానికుల అభ్యర్థన మేరకు వారి డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. అనంతరం శ్రావణ మాసం బోనాల జాతరలో భాగంగా ఆదివారం బాలంరాయిలోని శ్రీ దేవి దండు మారమ్మ,ఈద్గా అంబేద్కర్నగర్ లోని సీతల పోచమ్మ అమ్మవారి ఆలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా దండూ మారమ్మ ఆలయ ఈఓ రవికాంత్ ఆయనకు శాలువా కప్పి సత్కారించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా సీతల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన మాట్లాడుతు వివిధ విశేషాలంకరణలో కొలువై ఉన్న అమ్మవారు కంటోన్మెంట్ ప్రజలను చల్లంగా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ముప్పిడి గోపాల్,కృష్ణ,దాల్ రాజు,జగదీష్, సన్నీ,చిన్న రాజు,డబ్బెట శ్రీనివాస్,సంతోష్ ,శంకర్,డిఎం అశోక్ కుమార్,యాదవరావు,తీరత్ కుమార్,రవీందర్,యాదయ్య,శ్రీధర్. భారతమ్మ,స్వరూప,విజయ అరుణ,రజిని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుని జన్మదిన వేడుకలు.




**మోమిన్ పేట్. జూలై 27 (ప్రజా జ్యోతి )** మొమీన్ పేట్ మండలం కేసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆలంపల్లి ఆనందం ( నందు ) జన్మదిన వేడుకలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రిపోర్టర్ అశోక్ , శ్రీనివాస్ , గౌస్ , జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో అమ్మవార్ల బోనాల ఉత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ జులై 27(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వగ్రామమైన బాచుపల్లి శ్రీ శ్రీ పోచమ్మ మరియు శ్రీ శ్రీ రథమ్మా అమ్మవార్ల బోనాలకు ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరిన రాష్ట్ర చిప్ విప్ మరియు శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి మరియు డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తార హెయిర్ మరియు స్కిన్ క్లినిక్ ప్రారంభోత్సవం

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** హస్తినపురంలోని నాగార్జున కాలనీలో హెయిర్ మరియు స్కిన్ క్లినిక్ ఘనంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభోత్సవం చేసినారు అనంతరం వారు జ్యోతి ప్రజ్వలన చేసి తార యాజమాన్యం చేత శాలువతో కేంద్ర మంత్రిని సత్కరించారు అనంతరం తార యాజమాన్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ చర్మం మరియు జుట్టు కాలక్రమేణా మరియు వయస్సుతో సహజంగా క్షీణిస్తున్నప్పటికీ, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం చాలా అవసరం. కాబట్టి చర్మాన్ని ఎప్పుడు పొడిగా కాకుండా తేమగా చేసుకోండి, ఆరోగ్యకరమైన జుట్టును కాపాడుకోవడానికి మా దగ్గర అదునాత మైన ఎక్యుమెంట్ ఉన్నదని ఈ సందర్భంగా అన్నారు నేడు మనం తినే ఆహారంలో నాణ్యత ఉండటం లేదు కాబట్టి దానికి మన చర్మం కి మరియు హెయిర్ కి అనుకూలమైన సదుపాయాలు మన తారాలో ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు చక్కటి శరీరం కొరకు హెయిర్ కొరకు దృఢంగా ఉండటం కోసం ఈ క్లినిక్ ప్రారంభించామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో తల్లోజు ఆచార్య వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ముద్దు లచ్చిరెడ్డి కొప్పుల నరసింహారెడ్డి కొత్త రవీంద్ర గౌడ్ మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# చేయూత పెన్షన్లు పెంచాల్సిందే



**ఆగస్టు 2 నచేవెళ్లలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల సదస్సును విజయవంతం చేయండి**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ**

**చేవెళ్ల జూలై 27(ప్రజా జ్యోతి):**చేవెళ్లలో ఆగస్టు 2న నిర్వహించే చేయూత పెన్షన్ దారుల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండలం లోని ఊరెళ్ళలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా.. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ. ఎంఎస్పి సీనియర్ నాయకులు మసాయిపేట యాదగిరి మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమ యంలో సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, బీడీ కార్మికులకు రూ.4వేల ఇస్తామని చెప్పి మాట తప్పారని గుర్తుచేశారు. ఇచ్చిన మాటను నిలబెటుకోవాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జన ఏర్పాటు చేశారని, సన్నాహాకంగానే 2న చేవెళ్లలో సభ నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వికలాంగులు వృద్ధులు వితంతువులు నేత గీత బీడీ కార్మికులు ప్రజలు తరలిరావాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షుడు పెంటనోళ్ల నర్సింహ, సీనియర్ నాయకులు క్యాసారం శంకర్రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగళ్ల ప్రవీణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాని భానుప్రసాద్ తది తరులు పాల్గొన్నారు.

# 42శాతం రిజర్వేషన్ అమలుచేసి చిత్తశుద్ధి చాటుకోవాలి



తిరుమలగిరి జులై 27 ( ప్రజా జ్యోతి) బిసి లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేసి తన చిత్తశుద్ధి ని చాటుకోవాలని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన కార్యాలయం లో బిసి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు1న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నా పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు ఇచ్చిన హామీని అమలు చేయకుండా బిసి లను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకత లేకుండా కులగణన చేపట్టి హడావుడిగా అసెంబ్లీలో బిల్లు చేసి రాష్ట్రపతికి ఆమోదం కోసం పంపిందని,బిల్లును ఆమోదించడం కాదు,చట్టబద్ధత కల్పించాలని తాము ఆనాడే కోరామని తెలిపారు.గత ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు,కెసిఆర్ లు బిల్లులు ఆమోదించి పంపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందని,ఈ విషయం ప్రభుత్వానికి తెలిసినా ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదని విమర్శించారు.రోజుకో మాట పూటకో ముచ్చట అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక డ్రామాలు ఆడుతు ఇచ్చిన హామీ నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు మహారాష్ట్ర, బిహార్, ఒరిస్సా తదితర రాష్ట్రాలలో బిల్లులు తీసుకొచ్చినా న్యాయస్థానాలు కొట్టేశాయని వివరించారు.ఇప్ 5ఆర్డినెన్స్ తీసుకొస్తామని ప్రభు త్వం ప్రకటించిందని,బిల్లు తీసుకొచ్చిన అంశానికి సంబంధించి ఆర్డినెన్స్ తీసుకురావడం చట్టవిరుద్ధమని మేధావి వర్గాలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.42శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఇదే అంశంపై ఎవరైనా కోర్టుకు వెళితే బిఆర్ఎస్ పార్టీని బాధ్యులను చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మనబోయిన సైదులు యాదవ్,నాయకులు భారీ అశోక్ యాదవ్,˘మేష్,లింగస్వామి,అభిలాష్,నరేష్ తదితరులు ఉన్నారు.